batukammanews.com
TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

4 ఆగస్టు 2026
మంగళవారం

### హామీలను అమలు చేయడంలో

## ప్రభుత్వం విఫలమైంది

జాబ్ క్యాలెండర్ కాదు.. జాబ్ లెస్ క్యాలెండర్
బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ఉద్యోగాల భర్తీ చేపడతాం
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




02

## నామినేటెడ్ ఆశలు

# పల్లకిలో నేతలు

- పీసీసీ చీఫ్ ప్రకటనతో లీడర్‌లలో ఉత్సాహం
- పదవి కాలం ముగిసిన నేతలు మళ్ళీ ఆశలు
- ఈ సారైనా పోస్ట్ వస్తుందని గంపేడు ఆశలు పెట్టుకున్న ఆశవాహులు
- పెద్ద లీడర్‌ల వద్దకు క్యూ కట్టిన చోటా నాయకులు

నిజామాబాద్, బతుకమ్మ :నామినేటెడ్ పోస్టులను వారం రోజుల్లో భర్తీ చేస్తామని పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ చేసిన ప్రకటన అధికార పార్టీ నేతల్లో ఆశలు పెంచాయి. పీసీసీ చీఫ్ సొంత జిల్లా, ముగ్గురు ప్రభుత్వ సలహా దారులు కలిగిన మంత్రి పదవి లేని జిల్లాలో పదవుల పందేరశీకు తెర లేచింది. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో ఐదు కార్పొరేషన్ ల చైర్మన్ లు, నూడా చైర్మన్ పదవి తో పాటు, జిల్లా గ్రంథాలయం చైర్మన్ లు,పలు మార్కెట్ కమిటీ ల చైర్మెన్, ఆలయ కమిటీ పాలక మండల్ల పదవి కాలం కొన్నిటికి ముగసింది. మరి కొన్నిటికి సమయం ఆసన్నమైంది. ఈ సమయం లో నామినేటెడ్ పోస్టు భర్తీ వ్యవహారం కదలిక తెచ్చింది. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాల కాలం అయింది.



02

దక్కాయ్ అనే విమర్శలు ఉన్నాయి. మరి కొన్ని రోజుల్లో జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికలు జరుగాల్సి ఉంది. ఈ నేపథ్యంలో నామినేటెడ్ పోస్ట్ ల భర్తీ కసరత్తు కత్తి మీద సాముల మారింది.గతం లో నామినేటెడ్, కార్పొరేషన్, మార్కెట్ కమిటీ లలో, వివిధ పాలక మండల్లలో పదవులు పొంది అనుభవిస్తున్నవారు తమను కొనసాగించాలని అభ్యర్థిస్తున్నారు. ఈ మేరకు తమ గాడ్ ఫాధర్ ల చేత పైరవీలు చేస్తున్నారు. దశబ్ద కాలం పార్టీ కోసం కస్టపడి పని చేసినం తమనే తిరిగే కొంసాగించాలని చేస్తున్న సీపారాసులు ఏమేరకు పని చేస్తుందో వేచి చూడాలి. కొందరు ఎమ్మెల్యే లు కొత్త వారికీ అవకాశం ఇప్పించాలని ప్రయత్నం చేస్తుంటే, మరికొందరు మాత్రం పదవి కాలం పొడిగించాలని కోరుతున్నట్టు ల మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో కస్టపడి పని చేసిన వారికీ గుర్తింపు దక్కలని తమకు పదవులు కావాలని కోరుతున్నారు.

కొన్ని ప్రాంతాల్లో పదవులు పంపిణి చేయాలి అంటే బల్దీయా పలితల్లో జరిగిన నష్టం చూసే అవకాశం ఉంది. మిత్ర పక్షం తో పాటు ప్రతి పక్షం తో కలిసి మున్సిపల్, మేయర్ స్థానాలను గెలిచినా చేదు నిజం ఉంది. పంచాయతీ లలో, మున్సిపాలిటీ లల్లలో టికెట్ దక్కని వారు మళ్ళీ పదవులు కావాలని అడుగుతుండటం పార్టీ నాయకులకు మింగుడు పడటం లేదు.నామినేటెడ్ పోస్టు భర్తీ విషయం పార్టీ నాయకులకు తలనొప్పిలా మారింది. పదవులు భర్తీ చేస్తారా, పాత వారిని కొనసాగిస్తారా అనే చర్చ జరుగుతుంది. ఉమ్మడి జిల్లాలో ఐదు కార్పొరేషన్ పదవులు పొంది అనుభవిస్తున్నవారు అంత ఎమ్మెల్యే కాండిడేట్స్. వారికీ కొనసాగిస్తారు అనే చర్చ ఉంది.చాలామంది నేతలకు మొదటి విడితలో పదవులు దక్కలేదు. తోలి విడత లో పార్టీ నాయకుల కంటే జంపింగ్ జిలాని లకు కొత్తవారికి అంటే పాత జిల్లాలో ఐదు చైర్మన్ పోస్ట్ లలో ఎవరికి తప్పిస్తారో అనే పార్టీ లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ లో నేతల మధ్య సక్యత లేదు. గ్రూప్ రాజకీయాలకు కొదవ లెదు. ఏ నియోజకవర్గం లో ఎవరికి పదవులు దక్కుతాయో మరొకరితో పేచీ తప్పదు. ఇప్పటికి పలువురు నేతలకు పీసీసీ క్రమశిక్షణ కమిటీ క్లాస్ పీకిన దాకలాలు ఉన్నాయి.

### ఉమ్మడి జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖపై

## మంత్రి దామోదర సమీక్షా..

**హాజరైన ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు** | **పలు సేవలపై వినతులు**





06

హైదరాబాద్, బతుకమ్మ: హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన నిజామాబాద్ జిల్లా ఆరోగ్య శాఖపై విస్తృతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు, నిజామాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొని జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు అందుతున్న వైద్య సేవల నాణ్యత, ముఖ్యంగా గర్భిణీ స్త్రీల ఆరోగ్యం, శిశు ఆరోగ్య సంరక్షణ, టీకా కార్యక్రమాలు, వ్యాధుల నివారణ చర్యలు, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవల విస్తరణ, ఆసుపత్రుల పనితీరు, మందుల లభ్యత, వైద్య సిబ్బంది అందుబాటు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. అవసరమైన నిధులను మంజూరు చేయాలి : పోచారంఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి పాల్గొని బాన్సువాడ నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రుల సమస్యలు, అభివృద్ధి అవసరాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో నిర్మాణ దశలో ఉన్న, పూర్తికి చేరువలో ఉన్న ఆసుపత్రులకు అవసరమైన అదనపు నిధులు మంజూరు చేయాలని, ఇప్పటికే ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆసుపత్రుల్లో ఔషధాల లభ్యత, మౌలిక సదుపాయాలు, వైద్య సిబ్బంది కొరత వంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## ఆఫీసర్లూ... మీరూ ఫైను కట్టాల్సిందే

అధికారులు జనాల బాధలు పట్టించుకోవడంలేదు
సిద్దిపేట కలెక్టర్ హైమావతి
ప్రజావాణి కాస్తా.. ఆఫీసర్ల పాలిట 'పెనాల్టీ' వాణి !

02

సిద్దిపేట, బతుకమ్మ :సోమవారం రాగానే కలెక్టరేట్లల్ల ప్రజావాణి కౌంటర్ల ముందు జనాల తండ్లాట మామూలుగా ఉండదు. ఏండ్ల తరబడి ఆఫీసుల చుట్టూ చెప్పుల రిగేలా తిరిగినా పని కాక, ఆఖ రుకు కలెక్టరమ్మకు చెప్పుకుం దామని ఆశగా వస్తరు.



## ప్రజావాణికి 121 ఫిర్యాదులు



02

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 121 ఫిర్యాదులు అందాయి.

## హామీలను అమలు చేయడంలో
# ప్రభుత్వం విఫలమైంది



హైదరాబాద్, బతుకమ్మ :కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ విషయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ అమలుకాలేదని, అది "జాబ్ క్యాలెండర్ కాదు.. జాబ్‌లెస్ క్యాలెండర్" గా మారిందని వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ఉద్యోగాల భర్తీపై ఇచ్చిన హామీలు నెరవేరకపోవడంతో నిరుద్యోగ యువత తీవ్ర నిరాశలో ఉందన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నియోజకవర్గానికి చెందిన ఓ నిరుద్యోగ యువకుడు కాంగ్రెస్ హామీలు అమలు కాలేదని లేఖ రాసి ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం బాధాకరమని కేటీఆర్ అన్నారు. అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిరుద్యోగ యువత ఆత్మస్థైర్యం కోల్పోవద్దని, బలవన్మరణాలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగాల భర్తీ చేపడతామని హామీ ఇచ్చారు. ఇంజనీర్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసినట్లు చెబుతున్న "క్రిమినల్ వేస్ట్" వ్యాఖ్యలను కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ఇంజనీర్లు రాష్ట్ర అభివృద్ధికి కీలక పాత్ర పోషించారని, హైదరాబాద్‌లోని ఫ్లైఓవర్లు, కమాండ్ కంట్రోల్ సెంటర్, సచివాలయం, కాళేశ్వరం ప్రాజెక్టు వంటి నిర్మాణాలు ఇంజనీర్ల ప్రతిభకు నిదర్శనమని పేర్కొన్నారు. విదేశాల్లో పనిచేస్తున్న తెలంగాణ ఇంజనీర్లను కూడా అవమానించేలా ఈ వ్యాఖ్యలు ఉన్నాయని అన్నారు. రాహుల్ గాంధీ ఇతర రాష్ట్రాల్లో విద్యార్థుల సమస్యలపై స్పందిస్తారని, కానీ తెలంగాణలో నిరుద్యోగులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై మౌనం పాటిస్తున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కూడా రాహుల్ స్పందించలేదని అన్నారు. రాష్ట్రంలో రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం 10 వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదని ఆరోపించిన కేటీఆర్, అసెంబ్లీలో ప్రకటించిన రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమైందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగుల తరఫున ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. బీసీ రిజర్వేషన్లు, విద్యా హక్కు చట్టం అమలు, గురుకులాల పరిస్థితి, ఐటీ రంగంలో ఉద్యోగాల తగ్గుదల వంటి అంశాలపై కూడా కేటీఆర్ ప్రభుత్వాన్ని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో టెక్నాలజీ రంగ ఉద్యోగాలు తగ్గిపోయాయని, దీనిపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని కోరారు. వ్యవసాయ రంగంపై మాట్లాడుతూ, గోదావరిలో సమృద్ధిగా నీరు ఉన్నప్పటికీ వాటిని ఎత్తిపోసే చర్యలు ప్రభుత్వం చేపట్టలేదని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం చేస్తున్న విమర్శలను ఖండిస్తూ, రైతులకు నీరు అందించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని అన్నారు. మెట్రో ప్రాజెక్టు నిర్వహణ, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజాధన వినియోగంపై కూడా కేటీఆర్ ప్రశ్నలు లేవనెత్తారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వెనుక అవినీతి ఉందని ఆరోపిస్తూ, బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతున్నందుకే వారిపై వేధింపులు జరుగుతున్నాయని అన్నారు. ఈ మీడియా సమావేశంలో మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిచ్కుందలో పంచాయతీ సెక్రటరీల అరాచకం

### విధులు వదిలి బ్లాక్మెయిల్ రాజకీయాలు
### డ్యూటీ చేయకుండా పై అధికారులనే బెదిరింపులు
### "కులం" అడ్డుపెట్టుకుంటామంటూ వ్యాఖ్యలు




బిచ్కుంద, బతుకమ్మ : బిచ్కుంద మండలంలో పంచాయతీ సెక్రటరీల తీరుతో గ్రామీణ పాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ఒక ప్రత్యేక సామాజిక వర్గానికి చెందిన కొంతమంది సెక్రటరీలు విధులకు సక్రమంగా హాజరు కాకుండా, ప్రజా పనులను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఇక ప్రశ్నించేందుకు వచ్చిన ఉన్నతాధికారులను కూడా వదలడం లేదు. "మా పైకి వస్తే కులం పేరుతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం" అంటూ బహిరంగంగా బెదిరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

... విలేకరులను కూడా బెదిరిస్తున్నారా?

ఈ విషయంపై ఏ విలేకరి ఏమి రాసినా తాము అన్ని రకాలుగా చూసుకుంటామని, అవసరమైతే కమ్యూనిటీని అడ్డుపెట్టుకుంటామని సెక్రటరీలు బహిరంగానే వ్యాఖ్యలు చేస్తున్నారని తెలుస్తోంది. దీంతో నిజాలు బయటికి రాకుండా మీడియాపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

విధులకు ఎగనామం పెట్టడం, ఫైళ్లపై సంతకాలు చేయకుండా జాప్యం చేయడం వల్ల పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇతర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన పనులు గ్రామాల్లో నిలిచిపోతున్నాయి.

... అధికారులు స్పందించాలని డిమాండ్

ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని, విధులకు హాజరుకాని సెక్రటరీలపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# ఆఫీసర్లూ. . . మీరూ ఫైను కట్టాల్సిందే

కానీ, ఆ అర్జీలు కాస్తా కింది స్థాయి ఆఫీసర్ల టేబుళ్ల మీదకు చేరి, ఏసీ గాలికి పండుకుని మంచిగా నిద్రపోతుంటయ్. అధికారుల బద్ధకం చూసి చూసి విసిగిపోయిన కలెక్టర్ హైమావతికి గట్టిగా కోపం వచ్చింది. ప్రజావాణి అర్జీల పెండింగ్ మీద కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆఫీసర్లతో పెట్టిన మీటింగ్‌లో ఆమె చేసిన హెచ్చరికలు ఇప్పుడు అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నయ్. జనం ఇచ్చే కాగితాలను వారం రోజుల్లో పరిష్కరించాలని చెప్పిన కలెక్టర్, ముప్పై రోజుల డెడ్‌లైన్ పెట్టి ఒక కొత్త లొల్లికి తెరలేపారు. ఒక్కో పెండింగ్ అర్జీకి ఏకంగా వెయ్యి రూపాయల ఫైన్ వేస్తానని కలెక్టర్ హైమావతి వార్నింగ్ ఇచ్చారు. అంటే, ఒక ఆఫీసర్ దగ్గర వంద అర్జీలు నెల రోజులు పెండింగ్ ఉంటే.. లక్ష రూపాయలు ఫైన్ కట్టాలన్నమాట. ఫైన్ల భయం పెట్టి పనులు చేయించడం కాగితాల మీద బాగానే ఉంటది. కానీ, క్షేత్రస్థాయిలో ఈ రూల్ పాస్ అయితే, ప్రజలకు న్యాయం జరగడం కంటే, దరఖాస్తుల పరిష్కారం పేరిట ఎలక్ట్రానిక్ రికార్డులను క్లియర్ చేసే 'ఫేక్ పరిష్కారాల' ట్రెండ్ పెరిగే ప్రమాదం ఉంది. 30 రోజులు దాటుతుందనే రందితో, అసలు సమస్యను పరిష్కరించకుండానే కింది స్థాయి సిబ్బంది అర్జీలను ఆన్‌లైన్‌లో క్లోజ్ చేసే అవకాశాలు ఎక్కువ. లేదంటే ఏదో కారణం చెప్పి రిజెక్ట్ చేసే అవకాశాలూ లేకపోలేదు. కాబట్టి జనాలు జర పైలం! మీ అర్జీల మీద ఫైన్ల వసూళ్లు జరుగుతున్నాయో, లేక మీ సమస్యలు గాలికి ఎగిరిపోతున్నాయో ఎప్పటికప్పుడు మీరే క్రాస్ చెక్ చేసుకోవాలి. లేకపోతే ఈ ఆఫీసర్ల 'వెయ్యి రూపాయల' ఫైన్ భయానికి మీ దరఖాస్తులు డస్ట్ బిన్ పాలు కావడం ఖాయం !

## ప్రజావాణికి 121 ఫిర్యాదులు

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ భుజంగరావు తో పాటు ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులను ఆదేశించారు. సహేతుక వివరణలతో కూడిన వివరాలను వెంటదివెంట ఆన్ లైన్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ ఆశలు పల్లకిలో నేతలు

ఈనెపత్యం, త్వరలో జరిగే పరిషత్ ఎన్నికల ను దృష్టిలో ఉంచుకొని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ను కొందరిని నామినేట్ చేసే అవకాశం ఉంది. ఐతే అది కోర్ట్ కేసులు ఉండటం తో తమకు పదవులు కావాలని చాలామంది నేతలు ఒత్తిడి తెస్తు, పైరవీలు చేస్తుండటం విశేశం. కానీ పార్టీ ప్రభుత్వ పెద్దలు ఎవరిని కరుణిస్తారో, ఎవరికి అందలం దక్కుతుందో అనే టాక్ పార్టీ లో జోరుగా సాగుతుంది.చాలామంది నేతలకు మొదటి విడితలో పదవులు దక్కలేదు. తోలి విడత లో పార్టీ నాయకుల కంటే జంపింగ్ జిలాని లకు కొత్తవారికి అంటే పాత జిల్లాలో ఐదు చైర్మన్ పోస్ట్ లలో ఎవరికి తప్పిస్తారో అనే పార్టీ లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ లో నేతల మధ్య సక్యత లేదు. గ్రూప్ రాజకీయాలకు కొదవ లెదు. ఏ నియోజకవర్గం లో ఎవరికి పదవులు దక్కుతాయో మరొకరితో పేచీ తప్పదు. ఇప్పటికి పలువురు నేతలకు పీసీసీ క్రమశిక్షణ కమిటీ క్లాస్ పీకిన దాకలాలు ఉన్నాయి. ఈనెపత్యం, త్వరలో జరిగే పరిషత్ ఎన్నికల ను దృష్టిలో ఉంచుకొని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ను కొందరిని నామినేట్ చేసే అవకాశం ఉంది. ఐతే అది కోర్ట్ కేసులు ఉండటం తో తమకు పదవులు కావాలని చాలామంది నేతలు ఒత్తిడి తెస్తు, పైరవీలు చేస్తుండటం విశేశం. కానీ పార్టీ ప్రభుత్వ పెద్దలు ఎవరిని కరుణిస్తారో, ఎవరికి అందలం దక్కుతుందో అనే టాక్ పార్టీ లో జోరుగా సాగుతుంది.

# కేకేవై జాతీయ రహదారికి తక్షణం ఆమోదం తెలుపండి

### ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్



వెబ్ డెస్క్, బతుకమ్మ :కరీంనగర్ - సిరిసిల్ల -వేములవాడ - కామారెడ్డి - ఎల్లారెడ్డి - పిట్లం వరకు ఉన్న సుమారు 165 కిలోమీటర్ల రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించి వెంటనే నిధులు మంజూరు చేయాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నారు. ఈ మేరకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని ఢిల్లీ లోని వారి కార్యాలయంలో సోమవారం కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ రహదారి అభివృద్ధి వల్ల తెలంగాణ ఉత్తర, పశ్చిమ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు లభించడంతో పాటు మహారాష్ట్రతో అనుసంధానం మరింత బలపడుతుందని వివరించారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న దృష్ట్యా కేకేవై రహదారి అంశంపై ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లాలని కోరారు. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ కి కూడా వినతి పత్రం అందచేశారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న దృష్ట్యా కేకేవై రహదారి అంశంపై ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లాలని ఎంపి సురేష్ షెట్కార్ ని కోరారు. కేకేవై జాతీయ రహదారి మంజూరు చేయాలని ఎంపి కేంద్ర రోడ్డు, రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కి వినతి పత్రం అందచేశారు. ఇప్పటికే ఈ ప్రతిపాదనకు అవసరమైన సాంకేతిక, పరిపాలనా పరిశీలనలు పూర్తయ్యాయని, తెలంగాణ ప్రభుత్వం పలుమార్లు కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖకు సిఫార్సు చేసిందని లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ తుది ఆమోదం కోసం ప్రతిపాదన ఎదురుచూస్తోందని తెలిపారు. ప్రతిపాదిత జాతీయ రహదారి ఎన్‌హెచ్ - 563 (కరీంనగర్), ఎన్‌హెచ్ - 44 (కామారెడ్డి), ఎన్‌హెచ్ - 765డీ (ఎల్లారెడ్డి), ఎన్‌హెచ్ - 161 (పిట్లం)లను అనుసంధానించే కీలక కారిడార్‌గా మారుతుందని తెలిపారు. ఈ మార్గం ద్వారా ప్రయాణ సమయం తగ్గడంతో పాటు సరుకు రవాణా, వ్యవసాయం, వాణిజ్యం, పారిశ్రామిక రంగాలు, పర్యాటకం మరియు వేములవాడ వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలకు చేరుకోవడం మరింత సులభమవుతుందని పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనకు ఇప్పటికే కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ నుంచి సూత్రప్రాయ ఆమోదం లభించిందని, అనంతరం అవసరమైన సాంకేతిక నివేదికలు, గ్రీన్‌ఫీల్డ్ అలైన్‌మెంట్, ఇతర వివరాలు సమర్పించామని గుర్తు చేశారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం 2022లో, రాష్ట్ర రోడ్లు - భవనాల శాఖ మంత్రి 2024లో కూడా ఈ రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసిన విషయాన్ని వినతిపత్రంలో ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనకు తక్షణ ఆమోదం తెలిపి,కరీంనగర్--పిట్లం 165 కిలోమీటర్ల జాతీయ రహదారిని మంజూరు చేసి, పరిపాలనా, ఆర్థిక అనుమతులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కోరారు.

# అమరవీరుడు యాదిరెడ్డి కుటుంబానికి అండగా నిలిచిన కేటీఆర్

### చిన్నారి భవిష్య వైద్యానికి సహకారం

### కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు

హైదరాబాద్, బతుకమ్మ :తెలంగాణ ఉద్యమ అమరవీరుడు యాదిరెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచారు. యాదిరెడ్డి తమ్ముడి కుమార్తె భవిష్య వైద్య చికిత్సకు అవసరమైన సహాయాన్ని అందించి, ఆమెకు విజయవంతంగా మైనర్ శస్త్రచికిత్స పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నారు. చికిత్స అనంతరం కోలుకున్న చిన్నారి భవిష్యతో పాటు ఆమె కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని నంది నగర్ నివాసంలో కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారి ఆరోగ్య పరిస్థితిని కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు. ఆమెతో ఆప్యాయంగా మాట్లాడిన ఆయన, భవిష్య మంచి ఆరోగ్యంతో, దీర్ఘాయుష్షుతో ఎదగాలని, చదువుల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. గత నెల మొయినాబాద్ మండలం పెద్ద మంగళారం గ్రామంలో అమరవీరుడు యాదిరెడ్డి కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. ఆ సమయంలో యాదిరెడ్డి తమ్ముడి కుమార్తె భవిష్య ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్య గురించి తెలుసుకున్నారు. చిన్నారికి మైనర్ శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించిన విషయం



తెలియడంతో, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి మెరుగైన వైద్య సేవలు అందేలా పార్టీ తరఫున అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇచ్చిన మాట ప్రకారం భవిష్యకు చికిత్స అందేలా అన్ని విధాలా సహకరించిన కేటీఆర్‌కు యాదిరెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్లిష్ట సమయంలో తమ కుటుంబానికి అండగా నిలిచి భరోసా కల్పించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కూడా పాల్గొన్నారు.




## దండోరా ఉద్యమ బలోపేతానికి యువత ముందుకు రావాలి

### ఎంఆర్ పిఎస్ అర్బన్ నియోజకవర్గ ఇంచార్జ్ సరికేల పోశెట్టి



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :దండోరా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడంలో యువత కీలక పాత్ర పోషించాలని ఎంఆర్ పీఎస్ అర్బన్ నియోజకవర్గ ఇంచార్జ్ సరికేల పోశెట్టి మాదిగ పిలుపునిచ్చారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు నిజామాబాద్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో నిర్వహించనున్న నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ సమావేశాన్ని విజయవంతం చేయా లని ఆయన కోరారు. ఈ సమావేశానికి వినాయకనగర్‌కు చెందిన మా దిగ యువతతో పాటు కుల సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై ఉద్యమానికి మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి సంబంధించిన ప్రచారి కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ అర్బన్ ఇంచార్జి సరికేల పోశెట్టి మాదిగ, కో-ఇంచార్జి తెడు గంగారాం మాదిగ, సంపత్ మాదిగ, యమున, నగేష్, శ్రీకాంత్ తదితరుల నాయకత్వంలో నిర్వహించారు. బస్తీ బస్తీకి వెళ్లి సమావేశం ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజలను పాల్గొనాలని కోరారు. దండోరా ఉద్యమ లక్ష్యాల సాధనకు ప్రతి యువకుడు, ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలని నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## నందిపేట్ జడ్పీహెచ్ఎస్‌లో బాల గ్రామ సభ




నందిపేట్, బతుకమ్మ :నందిపేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సోమవారం బాల గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమకు ఎదురవుతున్న పలు సమస్యలను గ్రామ ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా పాఠశాలలో తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణ, పరిశుభ్రత వంటి అంశాలపై విద్యార్థులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. విద్యార్థులు ప్రస్తావించిన సమస్యలను నందిపేట్ సర్పంచ్ ఎర్రం లింగం శ్రద్ధగా విని, వాటిని నమోదు చేసుకున్నారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో నందిపేట్ సర్పంచ్ ఎర్రం లింగం, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల, ఉప సర్పంచ్ చందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేందర్, వార్డు సభ్యులు పాషా, పెట్ల శ్రీనివాస్, చింత శ్రీనివాస్, కంఠం చిన్నయ్య, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రెడిటేషన్ కమిటీల్లో టీడబ్ల్యూజేఎఫ్‌కు ప్రాతినిధ్యం కల్పించాలి

### తెలంగాణ హైకోర్టు ఆదేశాలు

హైదరాబాద్, బతుకమ్మ :రాష్ట్రంలోని జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీల్లో (డీఎంఏసీ) తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)కు ప్రాతినిధ్యం కల్పించాలని తెలంగాణ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. జర్నలిస్టు సంఘాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరాన్ని న్యాయస్థానం స్పష్టం చేసింది. అక్రెడిటేషన్ కమిటీల ఏర్పాటు సందర్భంగా అర్హత కలిగిన టీడబ్ల్యూజేఎఫ్‌కు ప్రాతినిధ్యం ఇవ్వకపోవడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీలను ఏర్పాటు చేసే సమయంలో తమ సంఘానికి స్థానం కల్పించకపోవడాన్ని సవాల్ చేస్తూ టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై గత ఆరు నెలలుగా విచారణ కొనసాగింది. ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ కార్యాలయ న్యాయవాదులు, పిటిషనర్ తరఫు న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. ప్రభుత్వ ఉత్తర్వులు, అక్రెడిటేషన్ కమిటీల ఏర్పాటు విధానం, జర్నలిస్టు సంఘాల ప్రాతినిధ్యానికి సంబంధించిన



నిబంధనలను పరిశీలించిన అనంతరం హైకోర్టు తీర్పు వెలువరించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, జస్టిస్ మొహినుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం తీర్పు ప్రకటిస్తూ రాష్ట్రంలోని అన్ని జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీల్లో టీడబ్ల్యూజేఎఫ్‌కు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ తీర్పుతో జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీల్లో టీడబ్ల్యూజేఎఫ్‌కు అధికారిక ప్రాతినిధ్యం లభించే అవకాశం ఏర్పడింది. జర్నలిస్టు సంఘాల మధ్య సమాన అవకాశాలు, పారదర్శకత, న్యాయబద్ధమైన ప్రాతినిధ్యానికి ఈ తీర్పు దోహదపడుతుందని న్యాయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. హైకోర్టు తీర్పును టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకత్వం స్వాగతించింది. జర్నలిస్టుల హక్కులు, గౌరవం, సంఘాలకు సమాన ప్రాతినిధ్యం కోసం సాగించిన పోరాటానికి ఇది న్యాయపరమైన విజయమని పేర్కొంది. తీర్పును వెంటనే అమలు చేసి అన్ని జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీల్లో టీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులను నియమించాలని ప్రభుత్వాన్ని కోరింది. "న్యాయం, ధర్మం తమవైపే ఉన్నాయని హైకోర్టు తీర్పు మరోసారి నిరూపించింది. ఈ విజయం టీడబ్ల్యూజేఎఫ్ సభ్యులందరిదీ" అని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తెలిపారు. భవిష్యత్తులో మీడియా అక్రెడిటేషన్ కమిటీల ఏర్పాటు సమయంలో గుర్తింపు పొందిన అన్ని జర్నలిస్టు సంఘాలకు సముచిత ప్రాధాన్యం కల్పించే దిశగా ఈ తీర్పు మార్గదర్శకంగా నిలుస్తుందని జర్నలిస్టు వర్గాలు పేర్కొంటున్నాయి.

## బోనాల ఉత్సవాలకు ప్రభుత్వ అండ

### కంటోన్మెంట్‌లో 270 ఆలయాలకు ఆర్థిక సహాయం



హైదరాబాద్, బతుకమ్మ :తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల మహోత్సవాలను భక్తులు వైభవంగా నిర్వహించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది ఆలయాలకు ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ ఏడాది కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని సుమారు 270 దేవాలయాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయంగా చెక్కులను మంజూరు చేసింది. ఆలయాలకు మంజూరైన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఆలయ కమిటీలు ఈ ఆర్థిక సహాయంతో బోనాల వేడుకలను మరింత ఘనంగా నిర్వహించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. తెలంగాణ సంప్రదాయాలు, పండుగల పరిరక్షణకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ ఆలయాల అభివృద్ధి, పండుగల నిర్వహణకు ప్రభుత్వం నిరంతరం సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని ఆలయాలకు అందించిన ఈ ఆర్థిక సహాయం బోనాల ఉత్సవాల్ల నిర్వహణకు మరింత ప్రోత్సాహాన్ని అందించనుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు





### అదనపు కలెక్టర్ వి.భుజంగరావు

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ వి.భుజంగరావు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం అన్ని శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. పంద్రాగస్టు సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించనున్న ఈ వేడుకకు సంబంధించి వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని సూచించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యాన వన, జిల్లా గ్రామీణాభివృద్ధి, ఫారెస్ట్, పశు సంవర్ధక, విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమం, పౌర సరఫరాల, పంచాయతీరాజ్, ఆర్టీసీ తదితర శాఖల పనితీరును చాటేలా శకటాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పంద్రాగస్టు వేడుకకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది విధిగా హాజరు కావాలని అన్నారు. ఎక్కడ కూడా జాతీయ పతాకం గౌరవానికి భంగం వాటిల్లకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రశంసా పత్రాల బహూకరణ కోసం శాఖల వారీగా ఉత్తమ ఉద్యోగుల పేర్లతో కూడిన ప్రతిపాదనలను నిర్ణీత గడువు లోపు పంపించాలని ఆదేశించారు. సన్నాహక సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, జెడ్పి సీఈఓ సాయాగౌడ్, నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,. డీఆర్డీఓ సాయన్న, కలెక్టరేట్ ఏ.ఓ బాలరాజు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## రోడ్లపై గేదెల కట్టివేతతో పారిశుద్ధ్య సమస్యలు

### చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్



నిజామాబాద్ రూరల్, బతుకమ్మ :తాళ్ల కొత్తపేట గ్రామంలో రోడ్లపై యథేచ్ఛగా గేదెలను కట్టివేయడం వల్ల పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా మారుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గేదెల వ్యర్థాల కారణంగా దోమలు, ఈగలు, ఇతర క్రిమి కీటకాలు పెరిగి ఇళ్లలోకి చేరుతున్నాయని, దీనివల్ల మలేరియా, డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని బాధితులు పేర్కొంటున్నారు. ఈ సమస్యపై గ్రామపంచాయతీ అధికారులు ఇప్పటికే కొందరు గేదెల వ్యాపారులకు నోటీసులు జారీ చేసినప్పటికీ, వారు వాటిని పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రోడ్లపై గేదెలను కట్టవద్దని సూచించినప్పటికీ కొందరు వ్యాపారులు ఎదురుతిరిగి దాడులకు పాల్పడుతున్నారని బాధితులు వాపోతున్నారు. గేదెల వ్యర్థాల వల్ల ఏర్పడుతున్న అపరిశుభ్ర వాతావరణం కారణంగా గ్రామంలో వ్యాధుల బారిన పడుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రోడ్లపై పశువుల కట్టివేతను నియంత్రించాలని, పారిశుద్ధ్య పరిరక్షణ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి పిలుపునిచ్చారు. ఇందూరు బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా ఇంచార్జి రాంనాథ్ సమక్షంలో నిర్వహించిన సమావేశంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమ నిర్వహణపై సోమవారం విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ, ప్రతి బీజేపీ కార్యకర్త ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రజల్లో దేశభక్తి భావనను పెంపొందించేలా కృషి చేయాలని సూచించారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయడంతో పాటు, పాఠశాలల్లో విద్యార్థులకు జాతీయ జెండాలను పంపిణీ చేసి వారిలో దేశభక్తి స్ఫూర్తిని పెంచాలని కోరారు. అలాగే తిరంగా ర్యాలీలు, బైక్ ర్యాలీలు, యువతతో అవగాహన కార్యక్రమాలు, జాతీయ గీతాలాపనలు, దేశభక్తి సాంస్కృతిక కార్యక్రమాలు, పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డు, ప్రతి బూత్ స్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించి, భారత త్రివర్ణ పతాక గౌరవాన్ని ప్రతి ఇంటికి చేర్చాలని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం దేశ సమైక్యత, జాతీయ ఐక్యతకు ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త తన పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి జాతీయ జెండా ఎగురవేసేలా ప్రజలను చైతన్యపరచాలని, యువతలో దేశభక్తిని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి, ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శులు పోతనకార్ లక్ష్మీనారాయణ, నాగోల్ల లక్ష్మీనారాయణ, మోర్చా అధ్యక్షులు ఓం సింగ్, వంశీ గౌడ్, వనిత, తిరుపతి రెడ్డి, కార్పొరేటర్లు శశాంక్, శ్రవణ్, యాదల నరేష్, బీజేవైఎం రాష్ట్ర కోశాధికారి అమంద్ విజయ్ కృష్ణ, జస్పాల్ సింగ్, గిరిబాబు తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఏడేళ్ల బాలికను వివస్త్రను చేసిన ఒకరికి ఏడేళ్ల కఠిన జైలుశిక్ష

### పోక్సో చట్ట ప్రకారం మరో ఐదేల్ల కారాగారం

### బాలికకు రెండు లక్షల రూపాయల పరిహారం చెల్లింపునకు నిజామాబాద్ జిల్లా న్యాయసేవ అధికార సంస్థకు సిఫార్సు

### నిజామాబాద్ జిల్లా ప్రత్యేక పోక్సో కోర్టు జడ్జి ధర్మవరపు వరూధిని తీర్పు

నిజామాబాద్ లీగల్, బతుకమ్మ :ఒక ఏడేళ్ల బాలికను వివస్త్రను చేయడం ఆ పై లైంగిక దాడి చేసిన బింగి అంకుష్ కు ఏడు, ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్షలు విదిస్తూ నిజామాబాద్ ప్రత్యేక పోక్సో కోర్టు జడ్జి ధర్మవరపు వరూధిని సోమవారం తీర్పు చెప్పారు. కోర్టు తీర్పులోని వివరాలు. నిజామాబాద్ నగరంలోని ఒక కాలోనిలో నివాసుముండే నలభై సంవత్సరాల బింగి అంకుష్ తన ఎదురింటిలో తల్లితండ్రులతో కలిసి ఉన్న ఏడేళ్ల బాలికపై చెడు దృష్టి కలిగి ఉన్నాడు. 2020 మార్చి, 20 న సాయంత్రం ఐదు గంటల సమయంలో ఇంటి పైన ఏడు సంవత్సరాల బాలిక దుస్తులు పైకి జరిపిన అంకుష్ తన తొడలపైన కూర్చుండబెట్టుకునడం చూసిన ఎదురింటి మహిళ కేకలు వేయడంతో అక్కడి నుండి పారిపోయాడు. బాలిక తల్లి పిర్యాదు స్వీకరించిన పోలీసులు పూర్తిస్తాయిలలో నేర విచారణ నిర్వహించిన అనంతరం కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు. కోర్టు నేర న్యాయ విచారణలో భాగంగా బాలిక వాంగ్మూలంతో పాటు సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేసిన కోర్టు ధ్రువీకరించుకున్న పత్రాలు మార్క్ చేసింది. సాక్షధారాల అనుసారం ముద్దాయి బింగి అంకుష్ ను దోషిగా నిర్ధారించింది. భారత శిక్షస్మృతి సెక్షన్ 354(బి) నేరపూరిత బల ప్రయోగంతో వివస్త్రను చేసిన నేరంకుగాను ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు పది వేల రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించని యెడల అదనంగా మూడు నెలల జైలుశిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు. లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం – 2012 సెక్షన్ 7 లైంగిక దాడి నేరంకు గాను ఐదు సంవత్సరాల కఠిన జైలుశిక్షతో పాటు ఐదు వేల రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించకుంటే అదనంగా రెండు నెలల జైలుశిక్ష అనుభవించాలని అదనపు జిల్లా సెషన్స్ జడ్జి వరూధిని తమ తీర్పులో వ్రాశారు. పోలీసుల తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నరసింహ రెడ్డి ప్రాసిక్యూషన్ నిర్వహించారు.

**బాలికకు రెండు లక్షల రూపాయల పరిహారానికి సిఫార్సు**



లైంగిక దాడికి గురైన బాలికకు నిజామాబాద్ జిల్లా న్యాయసేవ అధికార సంస్థ రెండు లక్షల రూపాయల పరిహారం అందజేయాలని జడ్జి వరూధిని సిఫార్సు చేశారు. జాతీయ న్యాయసేవల ప్రధికార సంస్థ నాల్సా దేశ వ్యాప్తంగా బాధితుల నష్ట పరిహార పథకంను అమలు చేస్తున్నది. క్రిమినల్ నేరాలలో తల్లితండ్రులను కోల్పోయిన పిల్లలు, పోక్సో కేసులలో తీవ్రమైన లైంగిక దాడులకు గురైన పిల్లలకు ఈ పథకంలో భాగంగా నేర తీవ్రతనుబట్టి పరిహారం అందజేస్తారు.

# క్లాసు వైపు కన్నెత్తి చూడని హెడ్మాస్టర్

### రూమే ప్రపంచం.....బిచ్కుంద గణేష్ మందిర్ పాఠశాల హెడ్ మాస్టర్ నిర్వాహకం

బిచ్కుంద, బతుకమ్మ :ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ అంటే పాఠశాలకు నాయకుడు. విద్యార్థులకు దిక్సూచి. కానీ జిల్లాలోని ఓ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మాత్రం ఈ నిర్వచనానికే తూట్లు పడుతున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం హెడ్మాస్టర్ వారానికి కనీసం 8 పీరియడ్లు బోధించాలి. ఒక పూర్తి సబ్జెక్టును ఒక తరగతికి తీసుకోవాలి. అకడమిక్ మానిటరింగ్, టీచింగ్ అబ్జర్వ్ చేయడం, పీటీఎం లు, అసెంబ్లీ నిర్వహణ వంటి కీలక బాధ్యతలు నిర్వర్తించాలి. అయితే ఇక్కడ పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. ఆయన ఉదయం స్కూల్‌కు వచ్చిన దగ్గర నుంచి సాయంత్రం వరకు




ఆఫీసు రూమ్‌కే పరిమితం. కుర్చీలో నుంచి లేవడం లేదు. రికార్డులు, ఫైళ్లు తప్ప క్లాసు గదుల వైపు కన్ను సైతం తిప్పడం లేదు.
. . . బోధన పూర్తిగా శూన్యం
వారానికి 8 పీరియడ్ల నిబంధన గాలికొదిలారు. ఒక్క పీరియడ్ కూడా క్లాసులోకి వెళ్లడం లేదు. దీంతో సబ్జెక్టు టీచర్లపై పని భారం పెరుగుతోంది. ఉపాధ్యాయులు సరిగా బోధిస్తున్నారా, సిలబస్ సకాలంలో పూర్తవుతుందా, విద్యార్థుల పనితీరు ఎలా ఉందో సమీక్షించడం లేదు. అసెంబ్లీ, పీటీఎం లు, క్రమశిక్షణ, విద్యార్థుల సమస్యల పరిష్కారం వంటివి పట్టించుకోవడం లేదు. లైబ్రరీ, ల్యాబ్ పీరియడ్లు, స్కూల్ ఈవెంట్స్ అన్నీ కాగితాలకే పరిమితం అవుతున్నాయి. పాఠశాలలో 57 మంది చిన్నారులు చదువుతున్నా, వారికి సరైన నాయకత్వం లేకపోవడంతో అకడమిక్ నాణ్యత పడిపోతోంది. ఉపాధ్యాయులు కూడా "హెడ్ సార్ రూమ్ నుంచి బయటకు రారు" అంటూ వాపోతున్నారు. తల్లిదండ్రులు స్కూల్‌కు వచ్చినా ఆయనను కలవడానికి అవకాశం లేక వెనుదిరుగుతున్నారు.

## ప్రారంభానికి సిద్ధమైన హనుమాన్ ఫారం 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :నిజామాబాద్ డివిజన్ పరిధిలోని నవీపేట్ మండలం హనుమాన్ ఫారం గ్రామంలో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభానికి సిద్ధమైంది. తెలంగాణ స్టేట్ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీఎన్ పిడీసీఎల్) ఆధ్వర్యంలో నిర్మించిన ఈ ఉపకేంద్రానికి సంబంధించిన సాంకేతిక పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయి. చీఫ్ ఇంజనీర్ (కన్స్ట్రక్షన్) చౌహాన్ జైవంత్ రావు, జిల్లా ఎస్ఈ (ఆపరేషన్) పీవీ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో అధికారులు సాంకేతిక తనిఖీలు నిర్వహించారు. ఉపకేంద్రంలో ఎలాంటి సాంకేతిక లోపాలు లేవని నిర్ధారించిన అనంతరం దీనిని టెక్నికల్ చార్జ్ చేశారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ మాట్లాడుతూ, హనుమాన్ ఫారం విద్యుత్ ఉపకేంద్రం అందుబాటులోకి రావడంతో పోతంగల్, హనుమాన్ ఫారం గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల్లోని వ్యవసాయ, గృహ విద్యుత్ వినియోగదారులకు మరింత నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందుతుందని తెలిపారు. ఈ ఉపకేంద్రం ప్రారంభం ద్వారా స్థానిక విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత బలోపేతం కావడంతో పాటు వ్యవసాయ అవసరాలకు, గృహ వినియోగానికి మెరుగైన విద్యుత్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఈ ఆపరేషన్ పీవీ రాజేశ్వరరావు, డీఈ ఆపరేషన్ నిజామాబాద్ ఎం. శ్రీనివాస్ రావు, డీఈ ఎంఆర్టీ/కన్స్ట్రక్షన్ డి.



వెంకటరమణ, ఈఈ సివిల్ స్వామి, ఏఈడీఈ కన్స్ట్రక్షన్ తోట రాజశేఖర్, ఏఈడీఈ ఆపరేషన్ జి. ప్రశాంత్ రెడ్డి, ఏఈడీఈ టీఆర్ఈ నిజామాబాద్ కె. నటరాజ్, ఏఈ కన్స్ట్రక్షన్ బోధన్ ఏ. కాశీనాథ్, ఏఈ ఆపరేషన్ నవీపేట్ ఆనంద్, జనపెల్లి జి. శ్రీనివాస్, ఏఈ ప్రొటెక్షన్ నిజామాబాద్ భాస్కర్ ప్రసాద్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ నరేందర్ నాయక్, ఎంఆర్టీ స్థానిక ఆపరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.ఫ

# కాలువలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

నిజామాబాద్ క్రైం, బతుకమ్మ :నిజామాబాద్ 5వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నిజాంసాగర్ కాలువలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కలకలం రేపింది. సోమవారం సాయంత్రం సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీశారు. మృతుడి వయస్సు సుమారు 30 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. మృతుడి ఎడమ చేతిపై "చెంచమ్మ" అనే పేరుతో టాటూ ఉన్నట్లు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మృతుడి ఆచూకీ కోసం పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మృతుడి వివరాలు తెలిసిన వారు టౌన్-5 పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

## అదనపు కలెక్టర్ వి.భుజంగరావు





నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, రెసిడెన్షియల్ స్కూళ్ళు, కళాశాలల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ వి.భుజంగరావు స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో సోమవారం అన్ని సంక్షేమ శాఖల ప్రభుత్వ విద్యా సంస్థల అధికారులు, నిర్వాహకులు, కాంట్రాక్ట్ ఏజెన్సీల ప్రతినిధులతో సమీక్ష జరిపారు. ఇటీవల పలు హాస్టళ్ళు, గురుకులాలను క్షేత్రస్థాయిలో సందర్శించిన సమయంలో నిర్వహణపరమైన లోపాలు తన దృష్టికి వచ్చాయని, తక్షణమే వాటిని సరిదిద్దుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థిని, విద్యార్థులకు డైట్ సమకూర్చాలని సూచించారు. కాంట్రాక్ట్ ఏజెన్సీలు నాణ్యమైన, తాజా కూరగాయలు, పండ్లు, మాంసాహారం సరఫరా చేసేలా నిశిత పర్యవేక్షణ జరపాలని, ఒకవేళ ఎవరైనా నాసిరకం వస్తువులు, చికెన్, మటన్ వంటివి సరఫరా చేస్తే వెంటనే షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించే విషయంలో అలసత్వం వహిస్తే ఎంతమాత్రం ఉపేక్షించబోమని, నిబంధనలు పాటించని కాంట్రాక్టు ఏజెన్సీని రద్దు చేసి, కొత్త వారికి బాధ్యతలు అప్పగిస్తామని స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యాల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, సానిటేషన్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని హాస్టళ్ళు, గురుకులాల నిర్వాహకులకు హితవు పలికారు. మండల ప్రత్యేక అధికారులు, ఆర్.సీ.ఓ లు క్రమం తప్పకుండా విద్యా సంస్థలను సందర్శిస్తూ, నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించాలని సూచించారు. సమీక్షా సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సురేష్, డీ.ఈ.ఓ అశోక్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ ప్రజావాణిలో 30 ఫిర్యాదులు స్వీకరించిన సీపీ



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను ఆయన స్వయంగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మొత్తం 30 ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమిషనర్, ప్రతి సమస్యను చట్టపరంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌ల ఎస్ఐలు, సీఐలకు సూచించారు. అవసరమైన సందర్భాల్లో సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యాదుల స్థితిగతులను తెలుసుకుని, త్వరితగతిన పరిష్కరించేందుకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి భయాందోళనలు లేకుండా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, పైరవీలకు తావులేకుండా నేరుగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించడం, పోలీస్ శాఖపై ప్రజలకు మరింత నమ్మకం పెంపొందించడం, శాంతి భద్రతలను పరిరక్షించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల సమస్యలపై నేరుగా ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరించేందుకు ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు.

# అనుమతులు లేని కేశాపూర్ నారాయణ జూనియర్ కాలేజీని సీజ్ చేయాలి

### విద్యార్థి సంఘాల ఫిర్యాదుపై కలెక్టర్ ఆదేశాలు
### జిల్లా ట్రైనీ కలెక్టర్‌కు విద్యార్థి సంఘాల వినతి
### అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :కేశాపూర్‌లో అనుమతులు లేకుండా కొనసాగుతున్న నారాయణ జూనియర్ కాలేజీపై తక్షణ చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు టీజీవీపీ, యూఎస్ఎఫ్ఐ, ఏఐఎఫ్‌డీఎస్ విద్యార్థి సంఘాల నాయకులు ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అనుమతులు లేకుండా కళాశాలను నిర్వహిస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో నారాయణ యాజమాన్యం చెలగాటమాడుతోందని విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. అధికారులు తనిఖీలకు వచ్చే సమయంలో కళాశాల పరిస్థితులు బయటపడకుండా విద్యార్థులను సమీపంలోని పార్కులకు తరలిస్తున్నారని, దీంతో విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదుపై స్పందించిన జిల్లా కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, అనుమతులు లేని కేశాపూర్ నారాయణ జూనియర్ కాలేజీని వెంటనే సీజ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు విద్యార్థి సంఘాలు వెల్లడించాయి. అలాగే నిబంధనలు ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (డీఐఈఓ), విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఇంతకాలం అనుమతులు లేని కళాశాలపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహించడంపై డిఐఈఓ ను కలెక్టర్ ప్రశ్నించినట్లు సమాచారం. చర్యలు ఆలస్యం కావడానికి గల కారణాలపై సరైన వివరణ ఇవ్వాలని ఆదేశించినట్లు విద్యార్థి సంఘాలు పేర్కొన్నాయి. కళాశాల పరిస్థితులను స్వయంగా పరిశీలించేందుకు త్వరలో ప్రత్యేక తనిఖీ నిర్వహిస్తానని కలెక్టర్ స్పష్టం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి కళ్యాణ్, యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్ది సూరి, ఏఐఎఫ్‌డీఎస్ కార్యదర్శి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# నిమ్స్ లో మూడు ఏళ్లలోనే 1,000 రోబోటిక్ శస్త్రచికిత్సలు

### వైద్య బృందాలను అభినందించిన ప్రభుత్వం

హైదరాబాద్, బతుకమ్మ :నిమ్స్ (నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) లో మూడు సంవత్సరాల లోపే 1,000 రోబోటిక్ – అసిస్టెడ్ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ అరుదైన మైలురాయిని సాధించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా నిమ్స్ వైద్యులు, నర్సులు, టెక్నీషియన్లు, ఇతర సిబ్బందికి అభినందనలు తెలిపారు. అత్యాధునిక వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఈ విజయం నిదర్శనమని పేర్కొన్నారు. నిమ్స్ లో నిర్వహించిన రోబోటిక్ శస్త్రచికిత్సల్లో 90 శాతానికి పైగా ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్ పథకాల ద్వారా ఉచితంగా అందించడం విశేషమని ప్రభుత్వం తెలిపింది. ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా ప్రతి పౌరుడికి ప్రపంచ స్థాయి వైద్య సేవలు అందించడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించింది. ఈ విజయానికి నాయకత్వం వహించిన నిమ్స్ డైరెక్టర్ డా. రాహుల్ దేవరాజ్‌తో పాటు వివిధ విభాగాల వైద్య బృందాలను ప్రభుత్వం ప్రత్యేకంగా అభినందించింది. భవిష్యత్తులోనూ నిమ్స్ ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలు సాధించి, ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించింది. నిమ్స్ లో రోబోటిక్ శస్త్రచికిత్సల విస్తరణ రాష్ట్రంలో ఆధునిక వైద్య సాంకేతికత వినియోగానికి మరో ముందడుగుగా నిలిచిందని వైద్య వర్గాలు పేర్కొన్నాయి.



## యోగ గురు దంపతులకు ఘన సన్మానం



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :గత 25 సంవత్సరాలుగా యోగ సాధన చేస్తూ ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్న యోగ గురువులను సోమవారం ఘనంగా సన్మానించారు. గురు పౌర్ణమి సందర్భంగా నిజామాబాద్ పట్టణంలోని అర్సపల్లిలో యోగ గురు దంపతులు యోగారత్న ఎక్కొండ ప్రభాకర్, లక్ష్మీ దంపతులను నాలెడ్జ్ పార్క్ పాఠశాలలోని మైనార్టీ యోగ సంఘ సభ్యులు వారి నివాసంలో కలిసి సత్కరించారు. గురుదక్షిణగా పండ్లు, ఫలాలు, పట్టు వస్త్రాలు అందించి తమ గౌరవాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మైనార్టీ యోగ సంఘ అధ్యక్షులు, రిటైర్డ్ ప్రిన్సిపల్ హబీద్ అలీ మాట్లాడుతూ యోగ సాధన ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహిస్తున్న యోగ గురువుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాలెడ్జ్ పార్క్ పాఠశాల వ్యవస్థాపకుడు ముజ్జిబ్ బాయ్, అగ్రికల్చర్ రిటైర్డ్ అధికారి షాహిద్ సాబ్, గౌస్, మునీర్, రిటైర్డ్ సబ్ రిజిస్ట్రార్ అహ్మద్, వహాబ్, సలీమ్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే యోగ బృందం సభ్యులు హాజరై యోగ గురు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## రైళ్లలో చోరీలు చేస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్


### రూ.2.40 లక్షల విలువైన సెల్‌ఫోన్లు స్వాధీనం



నిజామాబాద్ క్రైం, బతుకమ్మ :రైలులో ప్రయాణికుల నుంచి చోరీ చేసిన మొబైల్ ఫోన్ల కేసులో ఇద్దరు వ్యక్తులను పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. నిజామాబాద్ రైల్వే ప్లాట్‌ఫారంపై తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐఆర్ పీ హెచ్.సాయిరెడ్డి తెలిపారు. ఆయన వివరాల ప్రకారం, సిబ్బందితో పాటు ఆర్ పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ కల్పనా ఆధ్వర్యంలో ప్లాట్‌ఫారంపై తనిఖీలు నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో వారు తమ పేర్లు సయ్యద్ మజీద్ అలీ (22), మిర్జా అక్తర్ బేగ్ (19) అని వెల్లడించారు. వారి వద్ద నుంచి ఐఫోన్ 17 ప్రో, శాంసంగ్ ఎం 21 (రెండు ఫోన్లు), వివో టి 40 మొబైల్ ఫోన్‌తో పాటు ఆపిల్ ఇయర్‌బడ్స్ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఇవన్నీ రమేశ్వరం వెళ్లే రైలులో గత రోజు చోరీ చేసిన వస్తువులేనని నిందితులు అంగీకరించినట్లు పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న వస్తువుల మొత్తం విలువ సుమారు రూ.2,40,280 ఉంటుందని పోలీసులు తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసి కోర్టు ముందు హాజరుపరచనున్నట్లు వెల్లడించారు.

## 13వ వార్డు టీచర్స్ కాలనీలో 100 శాతం పూర్తైన ఎస్ఐఆర్

### కౌన్సిలర్ కోఆప్షన్‌కు కాలనీవాసుల సన్మానం



బాన్సువాడ, బతుకమ్మ :బాన్సువాడ పట్టణంలోని 13వ వార్డు టీచర్స్ కాలనీ పరిధిలోని 227వ పోలింగ్ బూత్‌లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ విజయవంతంగా వంద శాతం పూర్తయిన సందర్భంగా కాలనీవాసులు వార్డు కౌన్సిలర్ మహమ్మద్ ఖలేఖ్ ,మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఖమర్ గౌస్ పాషా, బీఎల్‌ఏలను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మహమ్మద్ ఖలేఖ్ మాట్లాడుతూ 227వ బూత్ పరిధిలో మొత్తం 703 ఎన్యూమరేషన్ ఫారాలు ఉండగా, వాటిలో 593 ఫారాలను విజయవంతంగా డిజిటలైజేషన్ చేసినట్లు తెలిపారు. మిగిలిన 110 ఫారాలు డబుల్ ఓట్లు, నివాస మార్పు మరణించిన వారి పేర్లకు సంబంధించినవని వివరించా రు.టీచర్స్ కాలనీలో ఎస్ఐఆర్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేయడంలో కృషి చేసిన బీఎల్ఓ వాణి , కపిల్ లకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తికావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారులను, ప్రజాప్రతినిధులను అభినందించారు.

## యువతే దేశానికి వెన్నుముక

ఆలపాటి హరికృష్ణ



రుద్రూర్, బతుకమ్మ :యువత దేశానికి వెన్నుముక అని యవతకు క్రీడాల్లో ప్రోత్సహించేందుకు గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు ఉచితంగా కోనేరు శశాంక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్లను పంపిణీ చేస్తున్నామని ట్రస్ట్ సభ్యులు ఆలపాటి హరికృష్ణ అన్నారు. సోమవారం రుద్రూర్ మండలంలోని అక్బర్ నగర్ గ్రామం లో క్రికెట్ కిట్టును ట్రస్ట్ సభ్యులు యూత్ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలపాటి హరికృష్ణ మాట్లాడుతూ యువత ఎక్కువ సమయం మొబైల్ ఫోన్ లలో గడుపుతు క్రీడాలకు దూరంవుతున్నారని తద్వారా మానసిక, శారీరకంగా ఎన్నో ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని, క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుంటే పట్టుదల తో ఏదైనా సాధించవచ్చునని అయన అన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు ఆలపాటి హరికృష్ణ ను అక్బర్ నగర్ యూత్ సభ్యులు మొహమ్మద్ లోఖ్మాన్ రఫీ శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో థామస్, మద్దిరెడ్డి రాజేష్,పత్తి సతీష్, షేక్ ఈసా, మొహమ్మద్ అల్తాఫ్, మొహమ్మద్ ఇర్ఫాన్, అసిఫ్, లోఖ్మాన్ రఫీ, ఆఫ్జాల్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



రుద్రూర్, బతుకమ్మ :తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా రుద్రూర్ మండల కేంద్రంతో పాటు రాయకుర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో సోమవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. శిశువు జన్మించిన గంటలోపే తల్లిపాలు పట్టించడం ఎంతో అవసరమని, మొదటి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రత్నకుమారి, ఆశా కార్యకర్త, గర్భిణీ స్త్రీలు, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీకొని బాలుడు మృతి



కామారెడ్డి, బతుకమ్మ :సదాశివనగర్ మండలంలో ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో తొమ్మిదేళ్ల బాలుడు మృతి చెందిన విషాద సంఘటన సదాశివనగర్ మండల పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇందల్వాయి మండలం చంద్రాయన్ పల్లి గ్రామానికి చెందిన సంగేమ్ అజిత్ కుమారుడు లక్ష్మణ్ (9) స్థానిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్నాడు. సదాశివ నగర్ మండలంలోని యాచారం గ్రామం వద్ద బాలుడిని ఒక ట్రాక్టర్ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాలుడిని తక్షణమే చికిత్స నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, ఆసుపత్రికి చేరుకునే సరికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఘటనపై సదాశివ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అధికారులు, కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి పోలీస్ అవుట్ పోస్ట్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు. పసివాడి మృతితో కుటుంబ సభ్యులు, చంద్రాయన్ పల్లి గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి.

# 38 కి పెరిగిన సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య

### వేగవంతమైన న్యాయం లక్ష్యంగా కేంద్రం నిర్ణయం



వెబ్ డెస్క్, బతుకమ్మ :సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను 34 నుంచి 38 కి పెంచే బిల్లుకు ఆమోదం లభించింది. న్యాయ వ్యవస్థపై పెరుగుతున్న భారం తగ్గించి, కక్షిదారులకు త్వరితగతిన న్యాయం అందించడమే ఈ నిర్ణయం ఉద్దేశమని కేంద్రం వెల్లడించింది. ప్రస్తుతం సుప్రీంకోర్టులో దాదాపు లక్ష పెండింగ్ కేసులు ఉన్నాయని కేంద్రం పేర్కొంది. ఒక ఏడాదిలో సుమారు 65 వేల కేసులను పరిష్కరిస్తున్నప్పటికీ, అదే సమయంలో దాదాపు 75 వేల కొత్త కేసులు నమోదవుతున్నాయని తెలిపింది.

. . . న్యాయ వ్యవస్థ బలోపేతానికి రూ.7 వేల కోట్లు

సత్వర న్యాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం న్యాయ మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం సుమారు రూ.7 వేల కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించింది. న్యాయమూర్తుల సంఖ్య పెంపుతో అదనపు భారం ఏర్పడినా, కక్షిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని కేంద్రం తెలిపింది. మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం 2019 లో ఒకసారి సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను పెంచిందని, ప్రస్తుతం మరోసారి పెంచుతూ ప్రజలకు వేగంగా న్యాయం అందేలా చర్యలు తీసుకుంటోందని పేర్కొంది.


. . . కొలీజియం వ్యవస్థపై చర్చ

న్యాయమూర్తుల నియామకాల్లో కొలీజియం వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా జాతీయ న్యాయ నియామక కమిషన్ (ఎన్జేఏసి) తీసుకురావడానికి గతంలో ప్రయత్నం జరిగినా, దాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసిన విషయాన్ని కేంద్రం ప్రస్తావించింది. జస్టిస్ ఉజ్జల్ భూయాన్ చేసిన వ్యాఖ్యలను దేశ ప్రజల అభిప్రాయంగా భావిస్తున్నామని, వాటిని స్వాగతిస్తున్నామని కేంద్రం తెలిపింది. ఆయన అభిప్రాయాలకు అనుగుణంగా భవిష్యత్తులో ప్రభుత్వం చర్యలు తీసుకునే అవకాశం ఉందని పేర్కొంది. కొలీజియం వ్యవస్థలో మరింత పారదర్శకత అవసరమని, అందుకోసం జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేయడం మంచిదనే అభిప్రాయాన్ని కేంద్రం వ్యక్తం చేసింది.

. . . ఈ 20 పై త్వరలో స్పష్టత

ఈ 20 ఇంధనం విషయంలో ఉన్న అపోహలను తొలగించేందుకు త్వరలో స్పష్టత ఇస్తామని కేంద్రం తెలిపింది. ఈ 20 వల్ల ప్రయోజనాలు ఉన్నాయని, నష్టాలపై వస్తున్న అనుమానాలకు సమాధానం ఇచ్చే ప్రయత్నం చేస్తామని పేర్కొంది. యూఏఈకి చెందిన ఓ కంపెనీతో కలిసి భారత్‌లో త్వరలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి ఈ 20 పై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించే ప్రయత్నం చేస్తామని కేంద్రం వెల్లడించింది.

# ఉమ్మడి జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖపై మంత్రి దామోదర సమీక్షా



చందూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం నిధుల కొరత కారణంగా నిలిచిపోయినందున దాని పూర్తి కోసం అదనంగా రూ.40 లక్షలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. వర్ని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలిసిస్ సౌకర్యం లేకపోవడంతో అక్కడ డయాలిసిస్ సెంటర్ ఏర్పాటు చేసి కిడ్నీ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. వర్ని ఆసుపత్రికి అవసరమైన వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, పరికరాలు మంజూరు చేయాలని, కోటగిరి 50 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తికి చేరుకున్న నేపథ్యంలో అవసరమైన సిబ్బంది, వైద్య పరికరాలు, మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. బాన్సువాడలో నిర్మాణంలో ఉన్న 100 పడకల ఏరియా ఆసుపత్రికి ఆధునిక వైద్య పరికరాలు, ఐసీయూ, ల్యాబ్ పరికరాలు, ఫర్నిచర్ మంజూరు చేయాలని, బాన్సువాడ పట్టణంలోని మాతా శిశు ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రుల్లో డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎంఆర్ఐ యంత్రం అందించాలి : ఎమ్మెల్యే ధన్ పాల్


నిజామాబాద్ జిల్లా జనరల్ ఆసుపత్రిలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే ధన్ పాల్ సమావేశంలో ప్రస్తావించారు. ఆసుపత్రికి అత్యవసరంగా ఎంఆర్ఐ యంత్రం, మార్చురీ ఫ్రీజర్లు అవసరమని వివరించి వాటిని మంజూరు చేయాలని కోరారు. ప్రస్తుతం ఉన్న ఆక్సిజన్ ప్లాంట్ సక్రమంగా పనిచేయడం లేదని, దీనికి శాశ్వత పరిష్కారంగా లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆసుపత్రిలో కొనసాగుతున్న మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, సివిల్ సర్జన్, రెసిడెన్షియల్ మెడికల్ ఆఫీసర్లు (ఆర్ఎంఓ లు), క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్ల నియామకాలు చేపట్టాలని కోరారు.

ఆసుపత్రి లో వైద్యుల కొరత ను తీర్చాలి : ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి

ఈ సమావేశంలో ఆర్మూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ రాకేష్ రెడ్డి గారు కూడా పాల్గొని నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆర్మూర్ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరత, సరిపడా సిబ్బంది లేకపోవడం, డిజిటల్ ఎక్స్ రే యంత్రం, అల్ట్రాసౌండ్ మెషిన్, ఈసీజీ యంత్రం, ఆపరేషన్ థియేటర్ పరికరాలు, నవజాత శిశు వార్మర్లు, క్రాష్ కార్ట్స్, వీల్‌చైర్లు, బెడ్లు, ఐవీ సెట్లు వంటి అవసరమైన సదుపాయాలను మంజూరు చేయాలని కోరారు. అలాగే ఆసుపత్రిలో బయోమెడికల్ వ్యర్థాల గది, మెకనైజ్డ్ లాండ్రీ, కిచెన్ షెడ్, టాయిలెట్లు వంటి మౌలిక వసతులను కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని అంకాపూర్ గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పిప్రి గ్రామానికి పీహెచ్ సీ, మచ్చర్ల గ్రామానికి ఆరోగ్య ఉపకేంద్రం, నందిపేట్ మండలానికి కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మాక్లూర్ మండలానికి సీహెచ్ సీ మంజూరు చేయాలని కోరగా, అంకాపూర్ గ్రామానికి పీహెచ్ సీ, నందిపేట్ మండలానికి సీహెచ్ సీ మంజూరు చేసినట్లు తెలిపారు.

100 పడకల ఆసుపత్రిని త్వరగా పూర్తి చేయాలి : బాల్కొండ ఎమ్మెల్యే

అదేవిధంగా హైదరాబాద్ సచివాలయంలో జరిగిన ఈ సమీక్ష సమావేశంలో మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొని బాల్కొండ నియోజకవర్గ ఆరోగ్య శాఖకు సంబంధించిన పలు ప్రతిపాదనలను మంత్రి కి అందించారు. భీంగల్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న 100 పడకల ఏరియా ఆసుపత్రి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, పెండింగ్‌లో ఉన్న ఆసుపత్రి బిల్లులను విడుదల చేయాలని కోరారు. భీంగల్‌లో ప్రస్తుతం ఉన్న పీహెచ్ సీ ను రాహత్ నగర్ గ్రామానికి తరలించేందుకు అనుమతి ఇవ్వాలని, రాహత్ నగర్‌లో నూతన పీహెచ్ సీ భవన నిర్మాణానికి పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. భీంగల్ పట్టణంలో కొత్త పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్ సీ) ఏర్పాటు చేయాలని, మోర్తాడ్ మండలంలోని పాలెం లేదా తిమ్మాపూర్ గ్రామంలో కొత్త పీహెచ్ సీ ఏర్పాటు చేయాలని కోరారు. బాల్కొండ మండల కేంద్రంలోని సీహెచ్ సీ కి కొత్త భవన నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని, బాల్కొండ, మోర్తాడ్ ప్రాంతాల్లో కొత్త పోస్టుమార్టం భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బాల్కొండ నియోజకవర్గంలోని 24ఐ7 పీహెచ్ సీ లు, సీహెచ్ సీ లకు అవసరమైన సిబ్బంది మంజూరు చేసి ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, 9 ఉపకేంద్ర భవనాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్హెచ్ఎం) నిధులను విడుదల చేయాలని కోరారు. అలాగే 18 ఆరోగ్య ఉపకేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల నిర్మాణానికి పరిపాలనా అనుమతులు ఇచ్చి నిధులు విడుదల చేయాలని, నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి ఎంఆర్ఐ యంత్రం మంజూరు చేయడంతో పాటు ఖాళీ పోస్టులను భర్తీ చేసి అత్యవసర అవసరాలకు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేయడం, ఆసుపత్రుల్లో ఆధునిక సదుపాయాలు కల్పించడం, అవసరమైన వైద్య పరికరాలు అందుబాటులోకి తీసుకురావడం, వైద్య సిబ్బంది కొరతను పరిష్కరించడం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని మంత్రి దామోదర రాజనర్సింహా తెలిపారు.



# మీ సేవ కేంద్రాలను మరింత పటిష్టం చేయాలి

## అత్యుత్తమ డిజిటల్ సేవలు అందించాలి ......రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు





హైదరాబాద్, బతుకమ్మ :రాష్ట్రంలో మీ సేవ కేంద్రాలను మరింత పటిష్టపరిచి ప్రజలకు అత్యుత్తమ డిజిటల్ సేవలు అందించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ప్రపంచ బ్యాంక్ గ్రూప్‌కు చెందిన డిజిటల్ – ఆసియా పసిఫిక్ ప్రాంతీయ డైరెక్టర్ మహేష్ ఉత్తమ్‌చందానీ నేతృత్వంలోని ప్రతినిధుల బృందంతో ప్రధాన కార్యదర్శి సమావేశమయ్యారు. సమావేశంలో డిజిటల్ ఇండియా – వికసిత్ భారత్ – 2047 లక్ష్యాల సాధనలో భాగంగా రాష్ట్రంలో మీ సేవ కేంద్రాల ఆధునీకరణ, భారత్ ఫ్యూచర్ సిటీలో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటు కోసం మౌలిక సదుపాయాల కల్పన, కృత్రిమ మేధస్సు (ఏఐ), సైబర్ భద్రత, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ), యువతకు ఐటీ ఆధారిత ఉపాధి అవకాశాల విస్తరణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ గవర్నెన్స్ రంగంలో అమలు చేస్తున్న సంస్కరణలను ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు అభినందించారు. రాష్ట్రంలో డిజిటల్ సామర్థ్యాల పెంపు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల వినియోగం, ప్రజా సేవల నాణ్యత మెరుగుదల, డేటా గవర్నెన్స్ వంటి రంగాల్లో ప్రపంచ బ్యాంక్ అందించగల సాంకేతిక సహకారం, జ్ఞాన భాగస్వామ్యం, అంతర్జాతీయ ఉత్తమ విధానాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. దేశంలో డిజిటల్ రంగంలో పెట్టుబడులకు హర్యానా, తెలంగాణ రాష్ట్రాలు అనుకూలంగా ఉన్నాయని పేర్కొన్న ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు, సుమారు రూ.2 వేల కోట్ల పెట్టుబడుల కోసం సమగ్ర ప్రాజెక్టు నివేదికలు (డీపీఆర్ లు) సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు.

. . . టీ – ఫైబర్ పై సమీక్ష

అనంతరం టీ – ఫైబర్ ప్రాజెక్టు పురోగతిపై ప్రధాన కార్యదర్శి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ విస్తరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సేవల విస్తరణ తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. టి – ఫైబర్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన డిజిటల్ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల మధ్య సమన్వయంతో ప్రాజెక్టు అమలులో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించి, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దూరిశెట్టి, ప్రపంచ బ్యాంక్ డిజిటల్ – ఆసియా పసిఫిక్ ప్రాంతీయ డైరెక్టర్ మహేష్ ఉత్తమ్‌చందానీ, టి–ఫైబర్ ఎం.డీ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ వివరాల నమోదును నిశితంగా పరిశీలించాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి






నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా కొనసాగుతున్న ఓటర్ల వివరాల నమోదు ప్రక్రియను ఏఈఆర్ఓ లు, సూపర్వైజర్లు నిశితంగా పరిశీలించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం హైదరాబాద్ నుంచి ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్, డేటా నమోదు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ బీఎల్‌వోలు వెబ్‌సైట్‌లో ఓటర్ల వివరాలు నమోదు చేసే సమయంలో అనేక పొరపాట్లు జరిగినట్లు గుర్తించామని, వాటి కారణంగా అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోతున్నాయనే ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. అందువల్ల బీఎల్‌వోలు నమోదు చేసిన ప్రతి వివరాన్ని ఏఈఆర్‌వోలు, సూపర్‌వైజర్లు తప్పనిసరిగా క్రాస్ వెరిఫై చేయాలని, లోపాలను గుర్తిస్తూ వాటిని సరిదిద్దాలని ఆదేశించారు. అనవసర తప్పిదాలకు ఆస్కారం కల్పిస్తే సంబంధిత బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పట్టణ ప్రాంతాల్లో డిజిటలైజేషన్ ప్రక్రియ ఇంకా పెండింగ్‌లో ఉందని, సూపర్‌వైజర్లు బీఎల్‌వోలతో నిరంతరం సమన్వయం చేసుకొని పనులను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే అన్ని స్థాయిల్లో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి ఎస్ఐఆర్ పురోగతి గురించి తెలియజేయాలని అన్నారు. గైర్హాజరు, మృతి చెందిన, వలస వెళ్లిన వారి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియను వచ్చే శనివారం వరకు పూర్తి చేయాలని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు అందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భుజంగరావు మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్వహించామని తెలిపారు. ఇప్పటికే రెండు నియోజకవర్గాలలో ఈ ప్రక్రియ పూర్తయ్యిందని, మిగతా సెగ్మెంట్లలో వివరాల నమోదు ప్రక్రియను పునః పరిశీలన జరిపిస్తున్నామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నీటి కొరత తీర్చేందుకు దాతల ముందడుగు

ఇందల్వాయి, బతుకమ్మ :ఇందల్వాయి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నెలకొన్న త్రాగునీటి సమస్య పరిష్కారానికి గ్రామానికి చెందిన యంగ్ స్టార్ యూత్ సభ్యులు ముందుకు వచ్చారు. పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు మధ్యాహ్న భోజనం అనంతరం ప్లేట్లు శుభ్రం చేసుకునేందుకు పాఠశాల ఆవరణ వెలుపలికి వెళ్లాల్సి వస్తోందని, అలాగే నీటి కొరత కారణంగా కొంతమంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయకుండా ఉంటున్నారని జూలై 14న బతుకమ్మ దినపత్రికలో వార్త ప్రచురితమైంది. ఈ వార్తకు స్పందించిన గ్రామానికి చెందిన యంగ్ స్టార్ యూత్ సభ్యులు సుమారు రూ.65 వేల వ్యయంతో పాఠశాలలో మినీ వాటర్ ట్యాంక్ నిర్మించాలని నిర్ణయించారు. ఈ మేరకు సోమవారం ఇందల్వాయి సర్పంచ్ లోకాని గంగామణి – గంగారం, ప్రధానోపాధ్యాయులు వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా యంగ్ స్టార్ యూత్ వ్యవస్థాపకులు ఇట్టెడీ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సమస్యను గుర్తించి తమవంతు సామాజిక బాధ్యతగా ఆర్థిక సహాయం అందించి మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి ముందుకు వచ్చామని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యంగ్ స్టార్ యూత్ అధ్యక్షుడు ఉప్పల్వాయి తరుణ్, ఉపాధ్యక్షుడు బైరి మదన్ మోహన్, యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

